వాటర్ ఫిజిబిలిటీ సర్టిఫికేషన్ సులభతరం

సిటీబ్యూరో, నవంబర్ 16(నమస్తే తెలంగాణ): నూతన భవనాలకు వాటర్ బోర్డు ఇచ్చే వాటర్ ఫిజిబిలిటీ ధ్రువీకరణ ప్రక్రియను వాటర్ బోర్డు సులభతరం చేసింది. వాటర్ ఫిజిబిలిటీ ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న 41రోజుల పని దినాల్లో జారీ చేసేందుకు ఏర్పాటు చేసింది. గతంలో ఉన్నట్లుగానే సీజీఎంకు దరఖాస్తు చేసుకుంటే ఆరు రోజుల్లో పరిశీలించి, 30 రోజుల్లో ఫీజు చెల్లించే అవకాశం కల్పిస్తారు. అక్కడి నుంచి 5 రోజుల పని దినాల్లో రెవెన్యూ విభాగం చీఫ్ జనరల్ మేనేజర్ సర్టిఫికెట్ జారీ చేయనున్నారు. దీంతో ప్రక్రియ వేగంగా జరిగిపోతుందని వాటర్ బోర్డు అధికారులు వెల్లడించారు.

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
O.S. No. 999 of 2021
Between :
ICICI Bank Limited ...Plaintiff
And
G Jesudas ...Defendant
To,
G Jesudas S/o G. Peter
Aged: Major, Occ: Business, H. No. 16-25, Malkajgiri, New Mirzalaguda, Near Vinayak Temple, Hyderabad- 47
Please take Notice that the above O.S. No. 999 of 2021 is stand posted to 03.12.2024 at 10:30 AM for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above.
If you fail to appear, then the matter will be heard in your absence.
(By THE ORDER OF THE COURT)
B. Praveen Kumar
Advocate
Hyderabad

దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి రిమాండ్

వివరాలు వెల్లడిస్తున్న కార్ఖానా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ

కంటోన్మెంట్, నవంబర్ 16: తాళం వేసి ఉన్న ఇండ్లలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఓ యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన కార్ఖానా పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. కార్ఖానా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... బోయిన్‌పల్లి పరిధిలోని మహాత్మానగర్‌కు చెందిన కళ్యాణ్‌కుమార్ ఓ ప్రైవేట్ కొరియర్ సంస్థలో కొరియర్ బాయ్‌గా పని చేసేవాడు. అక్టోబర్ 29వ తేదీన టెంపుల్ అల్వాల్ ప్రాంతంలో ఓ రెండంతస్తుల భవనంలోకి ప్రవేశించాడు. ఆ భవనంలో ఉన్న మూడు ఇండ్ల తాళాలు ఉండటం గమనించి ఓ ఇనుపరాడ్‌తో తాళాలు పగులగొట్టి దొంగతనానికి పాల్పడ్డాడు. రూ.33వేల నగదుతోపాటు బంగారు ఆభరణాలను దొంగిలించాడు. అనంతరం ఈనెల 5వ తేదీన కార్ఖానా పరిధిలోని ఓల్డ్ వాసవినగర్‌లోని చోల్ లా అపార్ట్‌మెంట్‌లోని 4వ ఫ్లోర్‌లో ఓ ఫ్లాట్‌కు తాళం వేసి ఉండటాన్ని గమనించి ఆ ఇంటి వద్దకు వెళ్లి ఇనుపరాడ్‌తో పగులగొట్టి రూ.55వేల నగదుతోపాటు బంగారు ఆభరణాలను దొంగిలించాడు. సీసీ కెమెరాల్లో కళ్యాణ్‌కుమార్ వాడిన వాహనాన్ని గుర్తించిన పోలీసులు రెండు రోజుల కిందట అతడిని అతని నివాసంలోనే అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దాదాపు రూ.10లక్షల విలువజేసే బంగారు నగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

శంషాబాద్ రూరల్, నవంబర్ 16: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. శంషాబాద్ పట్టణంలోని ఫ్లైఓవర్‌పై ప్రమాదం జరిగినట్లు సమాచారం అందడంతో వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు తీవ్ర గాయాలైన వ్యక్తిని పరిశీలించగా.. అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మండలంలోని పోశెట్టిగూడ గ్రామానికి చెందిన కావాలి దర్శన్(48) గతంలో వీఆర్‌వోగా పని చేశాడు. వీఆర్‌వో వ్యవస్థను రద్దు చేయడంతో సదరు వ్యక్తి రాచకొండ కమిషనరేట్ పరిధిలో అకౌంట్ సెక్షన్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. శుక్రవారం విధులు ముగించుకొని ఇంటికి చేరుకున్న ఆయన తిరిగి ద్విచక్ర వాహనంపై శంషాబాద్‌కు వస్తూ శంషాబాద్ పట్టణంలోని ఫ్లైఓవర్‌ను రాంగ్ రూట్లో ఎక్కుతుండగా హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న కారు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో దర్శన్ అక్కడికక్కడే మృతి చెందాడు. దర్శన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జీహెచ్‌ఎంసీ, మెప్మా అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీయూడీ ముఖ్య కార్యదర్శి దానకిశోర్

కొత్త ఎస్‌హెచ్‌జీ కోసం కసరత్తు

జీహెచ్‌ఎంసీ, మెప్మా అధికారులతో ఎంపీయూడీ ముఖ్య కార్యదర్శి సమీక్ష

సిటీబ్యూరో, నవంబర్ 16(నమస్తే తెలంగాణ): గ్రేటర్ పరిధిలో కొత్త స్వయం సహాయక సంఘాలు(సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్) ఏర్పాటుపై కసరత్తు చేయాలని జీహెచ్‌ఎంసీ, మెప్మా అధికారులను పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ ఆదేశించారు. శనివారం ఎంఏయూడీ కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ, మెప్మా అధికారులతో స్వయం సహాయక సంఘాల ఏర్పాటుపై సమీక్షించారు. బ్యాంక్ లింకేజీ టార్గెట్, కొత్త గ్రూపుల ఏర్పాటు, ఆంత్రప్రెన్యూర్‌షిప్ కార్యకలాపాల అభివృద్ధి తదితరాలపై సమీక్షించారు. అదేవిధంగా పాత సంఘాలను బలోపేతం చేసేలా ప్రాధాన్యత కల్పించారు. డీసీ, మున్సిపల్ కమిషనర్లతో సమావేశాలు నిర్వహించి కొత్త ఎస్‌హెచ్‌జీలను ఏర్పాటు చేయాలన్నారు. డిసెంబర్ నెలాఖరు నాటికి ఎస్‌హెచ్‌జీలను ఏర్పాటు చేసి, కొత్త సభ్యుల నమోదు పూర్తి చేయాలన్నారు. కొత్త ఎస్‌హెచ్‌జీలను ఏరియా లెవల్ ఫెడరేషన్లు, టౌన్ ఫెడరేషన్లకు అటాచ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీడీఎంఏ డైరెక్టర్ శ్రీదేవీ, ఎంఏయూడీ డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక, జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి, జాయింట్ కమిషనర్ వెంకటేశ్వర్‌రావు, మెప్మా స్టేట్ మిషన్ కోఆర్డినేటర్స్ పద్మ, జీహెచ్‌ఎంసీ ప్రాజెక్టు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో కాలిపోయిన గృహోపకరణాలు

కేపీహెచ్‌బీ కాలనీ, నవంబర్ 16: కేపీహెచ్‌బీ కాలనీలోని ఎన్ఆర్ఎస్ఏ కాలనీలో విద్యుదాఘాతంతో ఇండ్లలోని గృహోపకరణాలు కాలిపోగా.. ఒక్కసారిగా స్థానికంగా కలకలం రేపింది. వసంతనగర్ సెక్షన్ పరిధిలోని ఎన్ఆర్ఎస్ఏ కాలనీలో శనివారం విద్యుత్‌లైన్ మరమ్మతులు, చెట్లకొమ్మల తొలగింపు పనుల కోసం విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఏఈ వాణి పర్యవేక్షణలో ముందస్తుగా నిర్ణయించిన ప్రకారం ఉదయం పనులు ప్రారంభించగా.. కొద్ది సమయానికి కాలనీలోని ప్లాట్ నంబర్ 137 వద్ద ఉన్న పచ్చని చెట్టు నుంచి మంటలు చెలరేగాయి. ఈ మంటలు ఎందుకు వచ్చాయని ఆరా తీస్తే.. ఆ కాలనీ గుండా వెళుతున్న 220 కేవీ హైటెన్షన్ లైన్ నుంచి.. కిందకు విద్యుత్ సరఫరా అయినట్లు గుర్తించారు. ఆ వెంటనే అప్రమత్తమైన సిబ్బంది.. ఉన్నతాధికారులకు సమాచారం అందించి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అప్పటికే కాలనీలో నాలుగు, ఐదు ఇండ్లలో ఉన్న ఏసీలు, టీవీలు, విద్యుత్ తీగలు లాంటి గృహోపకరణాలు కాలిపోగా, బ్యాడ్మింటన్ కోర్టులో విద్యుత్ దీపాలు, వైర్లు దగ్ధమయ్యాయి. హైటెన్షన్ లైన్ నుంచి.. ఎల్‌టీ లైన్‌కు.. అక్కడి నుంచి హెచ్‌టీ లైన్‌ను విద్యుత్ సరఫరా కాగా, ఆ సమయంలో విద్యుత్‌లైన్ మరమ్మతులు, చెట్లకొమ్మలు తొలగిస్తున్న 20 మంది కార్మికులు విద్యుత్‌షాక్‌కు గురికాకుండా బయటపడ్డారు. విద్యుత్ సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించడంతో పెనుప్రమాదం తప్పిందని విద్యుత్ అధికారులు, స్థానికులు చర్చించుకున్నారు.

రాజ్యాంగ విలువలు కాపాడటం న్యాయవాదుల కర్తవ్యం

కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభాకర్

ఖైరతాబాద్, నవంబర్ 16 : దేశ రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రస్తుత న్యాయవాదులకున్న కర్తవ్యమని తెలంగాణ హైకోర్టు ప్రముఖ న్యాయవాది, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ అన్నారు. ఇండియర్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ గ్రేటర్ హైదరాబాద్ నగర 7వ మహాసభలు లక్డీకాపూల్‌లోని హోటల్ హాంఫైర్ ప్లాజాలో జరిగింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల నుంచి 300 మంది న్యాయవాదులు హాజరయ్యారు. ఆఫ్ లాయర్స్ ఇండియన్ అసోసియేషన్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఏవీ కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో మాజీ జిల్లా జడ్జి నడింపల్లి ఆనంద్‌రావు, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు దుస్స జనార్దన్, తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ అధ్యక్షుడు వై. కొండల్ రెడ్డి, కూకటల్‌పల్లి, నాంపల్లి బార్ అసోసియేషన్ల అధ్యక్షుడు వి. వసంత్‌కుమార్, జి.రాజవర్ధన్‌రెడ్డి, సిటీ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డి. హర్షవర్ధన్, మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు కేవీఎల్, ప్రధానకార్యదర్శి డి. జయ శ్రీనివాస్, సభ్యులు పి. రాములు, జి. రాజశేఖర్ రెడ్డి, లీలా కుమారి, జి. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం..

ప్రేమ పేరుతో విద్యార్థిని వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

హయత్‌నగర్, నవంబర్ 16: ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమై ప్రేమ పేరుతో వేధిస్తున్న ఓ వ్యక్తిపై కేసు నమోదైన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. హయత్‌నగర్‌కు చెందిన బీఎస్సీ నర్సింగ్ చదువుతున్న ఓ విద్యార్థినికి నాగార్జునసాగర్‌కు చెందిన చెరుకుపల్లి విజయ్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమయ్యాడు. ఆ పరిచయంతో వారు సరదాగా కలిసి తిరిగారు. ఆ సమయంలో దిగిన ఫొటోలు, వీడియోలు అందరికీ చూపిస్తూ ప్రేమ పేరుతో ఈనెల 14వ తేదీన తన కళాశాల నుంచి వస్తుండగా వెంటపడి బలవంతంగా తన బైక్‌పై ఎక్కించుకుని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి బెదిరించాడు. కొంత కాలంగా ఇంట్లో వారి అమ్మతో కాల్ చేస్తూ చంపుతా.. అని బెదిరిస్తూ కళాశాల ప్రదేశంలో దాడికి పాల్పడ్డాడు. దీంతో భయాందోళనకు గురైన ఆ విద్యార్థిని తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, ఈనెల 15న తన ఇంటికే వచ్చి అడ్డుపడి తన నాన్నపై దాడికి పాల్పడ్డాడు. అతని ద్వారా తనకు, తన ఫ్యామిలీకి రక్షణ కల్పించగలరని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జహీరాబాద్‌లో రోడ్డు ప్రమాదం

ఇద్దరు నగరవాసులు మృతి

- కల్వర్టును ఢీకొట్టిన కారు
- దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా ఘటన

సురేశ్‌కుమార్, నర్సింహారావు(ఫైల్)

జహీరాబాద్ సమీపంలో కల్వర్టును ఢీ కొట్టడంతో నుజ్జునుజ్జయిన కారు

జహీరాబాద్, నవంబర్ 16: దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో అదుపు తప్పి కల్వర్టును ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్రగాయాలైన ఘటన జహీరాబాద్ పట్టణ సమీపంలోని ఆదర్శ్‌నగర్ పరిధిలోని 65వ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. జహీరాబాద్ పట్టణ పోలీసులు కథనం ప్రకారం.. హైదరాబాద్ పట్టణ ప్రాంతంలోని సూరారంలోని శివాలయం కాలనీకి చెందిన సురేశ్, సంజీవ్‌రావు, శివకుమార్, మనోజ్ కలిసి కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా ప్రాంతంలోని గానుగపూర్ దత్తాత్రేయ స్వామి ఆలయానికి దర్శన నిమిత్తం వెళ్లారు. స్వామివారి దర్శన అనంతరం తిరిగి శుక్రవారం రాత్రి కారులో హైదరాబాద్‌కు బయలుదేరారు. జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శ్‌నగర్ కాలనీ సమీపంలో కారు అదుపు తప్పి జాతీయ రహదారిపై ఉన్న కల్వర్టును బలంగా ఢీకొట్టింది. దీంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జయింది. జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్ సిబ్బందితో హుటాహుటినా ఘటనా స్థలానికి చేరుకున్నారు. కారులో ప్రయాణిస్తున్న వారిలో సురేశ్‌కుమార్ ఘటనా స్థలంలోనే మృతి చెందగా తీవ్రగాయాలైన సంజీవ్‌రావు, మనోజ్, శివకుమార్‌ను చికిత్స నిమిత్తం పోలీసులు జహీరాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వీరి పరిస్థితి ఆందోళనకారంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో మార్గమధ్యంలోనే తీవ్రగాయాలైన నర్సింహారావు మృతి చెందాడు. మిగిలిన ఇద్దరు మనోజ్, శివకుమార్‌ను సంగారెడ్డికి తరలించగా, అక్కడ ప్రథమ చికిత్స అనంతరం వీరిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. నిద్రమత్తులోనే ఈ ఘటన జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కాశీనాథ్ పేర్కొన్నారు.

అంబర్‌పేటలో 'బీజేపీ మూసీ నిద్ర'

మూసీ పరివాహక ప్రాంతాల్లో బీజేపీ మూసీ నిద్రలో భాగంగా అంబర్‌పేట డివిజన్ గోల్నాక తులసీ రాంనగర్ లంకబస్తీలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి పర్యటిస్తున్నారు. శనివారం సాయంత్రం లంక బస్తీలో పర్యటించిన కిషన్‌రెడ్డి స్థానిక ప్రజలను కలిసి వారి కష్టాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా శనివారం రాత్రి ఆయన లంకబస్తీలోనే బస చేశారు. కేంద్ర మంత్రి వెంట స్థానిక బీజేపీ నాయకులు ఉన్నారు. *– గోల్నాక, నవంబర్ 16*

కెమెరా లెన్స్ చోరీ.. ఇద్దరి రిమాండ్

కార్వాన్, నవంబర్ 16: చోరీలకు పాల్పడుతున్న ఇద్దరిని గుడిమల్కాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కుల్సుంపురా డివిజన్ ఏసీపీ మునావర్, గుడిమల్కాపూర్ సీఐ బి.రాజు తెలిపిన ప్రకారం...ఈనెల 7న గుడిమల్కాపూర్‌లోని గ్రీన్‌హౌజ్ ఫంక్షన్‌హాలులో పెండ్లిలో ఫొటో షూట్‌లో ఉన్న అంబర్‌పేటకు చెందిన ఫొటోగ్రాఫర్ బిజ్జి ఆదిత్యకు చెందిన రూ.70వేల విలువజేసే సోని కెమెరాలెన్స్‌లు చోరీకి గురయ్యాయని ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ కె.మహబూబ్ బాషా తన సిబ్బందితో కలిసి శనివారం గుడిమాల్కాపూర్ మోఘల్‌ఖానా నాలా ప్రాంతంలో వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఇబ్రహీంపట్నం పరిధిలో చోరీకి పాల్పడి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఫొటోగ్రాఫర్‌లు కార్వాన్ ఉప్పర్‌బస్తీకి చెందిన జి.ప్రవీణ్‌కుమార్(43), అత్తాపూర్ హైదర్‌గూడకు చెందిన జి.భిక్షపతి(44) పోలీసులను చూసి బండి వదిలి పారిపోవడానికి ప్రయత్నించారు. అప్రమత్తమైన సిబ్బంది వారిని పట్టుకుని స్టేషన్‌కు తరలించి విచారించగా చేసిన చోరీలు అంగీకరించినట్లు తెలిపారు. గుడిమల్కాపూర్, కుల్సుంపురా, అత్తాపూర్, మీర్‌పేట, మైలార్‌దేవ్‌పల్లి, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో పలు ఫంక్షన్‌హాళ్లలో ఫొటోగ్రాఫర్‌ల కెమెరాల లెన్స్‌లను చోరీ చేసినట్లు ఒప్పుకున్నట్లు వారిపై ఆయా పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదైనట్లు విచారణలో తేలిందన్నారు. మోటర్ సైకిళ్లతోపాటు కెమెరాలు, లెన్స్‌లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

మైక్రో సర్జరీతో మెరుగైన ఫలితాలు

డాక్టర్ తిరుమల్

ఖైరతాబాద్, నవంబర్ 16: న్యూరో సంబంధిత వ్యాధులకు ఆధునిక చికిత్స విధానాలు అందుబాటులోకి వచ్చాయని నిమ్స్ న్యూరో సర్జరీ విభాగం అడిషనల్ ప్రొఫెసర్ డాక్టర్ వై.తిరుమల్ అన్నారు. ది న్యూరోలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, నిమ్స్ దవాఖాన సంయుక్తాధ్వర్యంలో 'మైక్రో సర్జరీ, మైక్రో న్యూరోవాస్కులర్ అనస్టోమోసిస్' అనే అంశంపై న్యూరో వైద్యులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, సదస్సు జరిగింది. డాక్టర్ తిరుమల్ మాట్లాడుతూ.. బ్రెయిన్ బైపాస్ సర్జరీలు ఎంతో క్లిష్టమైనవని, స్ట్రోక్ కేసులతోపాటు చిన్నారుల్లో వచ్చే మెదడు సంబంధిత వ్యాధులకు ఆధునిక చికిత్స విధానం ఎంతో దోహదపడుతుందన్నారు. అరుదైన 'మోయ మోయ' వ్యాధితో మెదడులో రక్తనాళాలు దెబ్బతిని, గడ్డకట్టడం కాని, చిట్లిపోవడం కాని జరుగుతుందని, ఇలాంటి పరిస్థితుల్లో అలాంటి సందర్భాల్లో బ్రెయిన్ బైపాస్ సర్జరీ ద్వారా ఈ సమస్యను సరిచేయవచ్చన్నారు. అనంతరం మైక్రో సర్జరీ విధానంపై న్యూరో వైద్యులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చారు. ఈ సదస్సులో డాక్టర్ క్రిష్ శ్రీధర్, డాక్టర్ మానస్ పాణిగ్రహి, డాక్టర్ వంశీ, డాక్టర్ సుచంద భట్టాచార్జి పాల్గొన్నారు.

ఆందోళన చేపడుతున్న సికింద్రాబాద్ పీజీ కళాశాల విద్యార్థులు

సికింద్రాబాద్ పీజీ కాలేజీలో విద్యార్థుల ఆందోళన

కంటోన్మెంట్, నవంబర్ 16 : సికింద్రాబాద్ పీజీ కళాశాలలో విద్యార్థుల ఆందోళనకు దిగారు. విద్యార్థులకు నాణ్యతలేని ఆహారం పెడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ కళాశాల ప్రాంగణంలో శనివారం ఉదయం నిరసనకు దిగారు. హాస్టల్లో సరైన భోజన వసతులు కల్పించకుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. కళాశాల ప్రిన్సిపాల్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. వార్డెన్ రంగనాథ్‌కి విద్యార్థులకు మధ్య కాసేపు వాగ్వాదం జరిగి ఉద్రిక్తతకు దారితీసింది. అనంతరం విద్యార్థులు కళాశాల భవనం ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. దీంతో ఘటనాస్థలికి చేరుకున్న బేగంపేట పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. సమాచారం తెలుసుకున్న కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మృదుల ఆందోళన చేస్తున్న విద్యార్థులతో చర్చించారు. మరోసారి ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, నాణ్యమైన ఆహారం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళనను విరమించారు.

డైరెక్టర్ కృష్ణారావుకు పది పరీక్ష ఫీజు గడువు పెంచాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేస్తున్న లింగం గౌడ్, బడే సాబ్

టెన్త్ పరీక్ష ఫీజు గడువును పొడిగించాలి

తెలుగు యూనివర్సిటీ, నవంబర్ 16: పదవ తరగతి పరీక్షల ఫీజు గడువును ఈనెల 30వ తేదీ వరకు పొడిగించాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావుకు శనివారం నాంపల్లిలోని కార్యాలయంలో కలిసి లింగంగౌడ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షల గడువు ఈనెల 18వ తేదీతో ముగుస్తున్నందున పలువురు విద్యార్థులు తమ విద్యార్హతల వివరాలను యుడైస్ పోర్టల్‌లో నమోదు చేసుకోలేదని తెలిపారు. గతంలో కేవలం పదవ తరగతి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తేనే ఫీజు చెల్లించే అవకాశం ఉండేదని, ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రతి విద్యార్థి కచ్చితంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న వివరాలు ఆన్‌లైన్‌లో తప్పనిసరి చేయడం వల్ల నేటికీ పూర్తిస్థాయిలో నమోదు చేయకపోవడంతోపాటు సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటిని దృష్టిలో ఉంచుకుని ఫీజు చెల్లింపు గడువును పొడిగించాలని కోరారు. ఏంబీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు బడేసాబ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL
★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-335868

GOLD FINANCE
★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-336601
★SLNS Jewellary Work: అన్ని బ్యాంకులు మరియు Pvt. Finance కంపెనీలలోని మీ Gold విడిపించి, ప్రస్తుత మార్కెట్ ధరకు కొనబడును. Ph: 6309617426. NT-339397

TOURS & TRAVELS
★24-11-24 పంచారామాలు అన్నవరం, ద్వారకా తిరుమల, కనక దుర్గమ్మ; డిసెంబర్ 2024 కాశీ 9 నిద్రలు & ఫిబ్రవరి 2025 ప్రయాగ కుంభమేళా గుజరాత్, రాజస్థాన్ యాత్రలు. బ+భో+వ. భాగ్యలక్ష్మి టూర్స్: 9397617094. NT-1457

OLD AGE HOME
★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, బీర్వాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-339312

SPOKEN ENGLISH
★Learn Spoken English Online. Call: B.Venkateshwarloo, M.A. English. 9502699896. NT-334836

PLOT FOR SALE
★నాగార్జున సాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం. రూ. 8,990/-, DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 500 గ్రా. సిల్వర్ ఫ్రీ. ఫోన్: 9014297729. NT-339388
★Uppal Depot, 117 Sq.Yds., North Face, Plot Size: 25 X 42, Near Maangalya Mall, Medipally, Bank Loan Available, Plz. Contact: 9972647628. NT-335091
★Rajenderanagar, Prestige Nirvana Budvel, Villa Plot for Sale: Measuring 300 Sq.yd., West Face in a Premium Gated Community. Ph: 9849067474. NT-338959

LAND FOR SALE
★LAND FOR SALE: Acres 8-00 Gts. Near Ramky & Signature Villas Near Tukkuguda, One Kilometre from Saraswathiguda & Facing to Saraswathiguda to Lemur Village Road. Land is Near by proposed 300 Ft. wide GREEN FIELD Road to upcoming 4th City. Ph: 9618537642. NT-339202
★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 9949165733. NT-335192

My Friend Detergent Powder
Mobile: 98660 77613
Email: padmaindustries92@gmail.com

FLAT FOR SALE
★Kukatpally Prgt Ngr Hi-Rise 36 Floors 2BHK Flats 53L, 3 BHK 69L. ECIL Kapra indp house Gated G+2 120 Sq.yds. RS. 1.75 Cr. Rents 40K. Chegunta Plots Rs. 24L, Narketpally Plot 100 yds. 6L, Janagam Yerragollaphad 605 yds. Farm Land Rs. 4L. Narayankhed Kangti 605 yds. 6L. Cont: 9059163247. NT-332541
★Neredmet Near Ramakrishna Puram MMTS Rly. Stn. 2 & 3 BHK Dlx. Flats with Occupancy Certificate, No GST, Community of 75 Flats. Ph: 9849529518, 9440148865. NT-1447

HOUSE FOR SALE
★House for Sale: G+3 Flr. Koheda ESI Despencer Opp. CR Nagar Clny. Plot 47 part East & South Corner 40-0" Rds., 220 Sq.yd. 6200 Sft. Ph: 7995170539 / 8008170539 / 9912382688. NT-334545

WANTED
jobs Apply Now!
★రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (Freshers Only): 9391184511. NT-339356
★సోమాజిగూడ ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. మంచి జీతం కలదు, PF మరియు ESI సౌకర్యం కలదు. సంప్రదించగలరు: 9154638558. NT-334541
★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ: 10K to 15K మరియు టీం లీడర్స్ శాలరీ: 50 వేల వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793. NT-339387
★తార్నాక వాటర్ ప్లాంట్‌లో పని చేయుటకు ''ఆటో డ్రైవర్లు, హెల్పర్లు'' కావలెను. Contact: 9849386852. NT-335858
★10th క్లాస్ పాస్ సర్టిఫికేట్, డ్రైవింగ